మాటమార్చిన సీఎం రాజీనామా చేయాలి

- రైతులను నమ్మించి మోసం చేస్తే ఊరుకోం..
- గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్
- రైతుభరోసాపై భగ్గుమన్న బీఆర్ఎస్
- పాలమూరులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 6: రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని చెప్పి మాటమార్చి రూ. 12వేలే ఇస్తామని మాటమార్చిన సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. పెట్టు బడి సాయంలో దగా చేయడాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. రైతుభరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని, ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం పెట్టు బడి సాయం ఇవ్వాలని.. లేదంటే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని అందులో సగం మంది మత్రమే రుణమాఫీ పొందరన్నారు. రుణమాఫీ చేశామని మంతులు ప్రకటించిన.. ఉప ముఖ్యమంత్రి మాత్రం సంక్రాంతిలోగా రుణమాఫీ చేసి, రైతు భరోసా అందిస్తామని ప్రక టించారు. ఇలా ఒక్కొక్కరు ఒకలా మాట్లాడుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిమాట తప్పుతూ, ప్రతి హామీని విస్మరిస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే మోసం, దగా అని మళ్లీ నిరు పించుకున్నారని ఆరోపిం చారు. ఎకరాకు రూ.15 ఇస్తామని చెప్పి 12 ఇస్తామంటూ మాట మార్చడం సరికాదన్నారు. ఎన్నికల హామీ నెరవే ర్చేదాక ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సిం హులు, ముడా మాజీ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, పెద్దదర్పల్లి గ్రామాధ్యక్షుడు యాదయ్యగౌడ్, జంబులయ్య, బీఆర్ఎస్ నాయకులు గణేశ్, దేవేందర్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ హామీలను బొంద పెట్టిన బీఆర్ఎస్

భూత్పూర్‌లో ప్రభుత్వ హామీలను పూడ్చిపెడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్, జనవరి 6: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను పూడ్చి బొంద పెట్టి భూత్పూర్ బీఆర్ఎస్ వినూత్న నిరసన చేపట్టారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసాను రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పుడు మాటతప్పి షరతులతో కూడిన రూ.12వేల రైతు భోసాను ఇస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని విమర్శించారు. సీఎం రేవం తొడ్డి బీఆర్ఎస్ నామస్మరణ చేయడం తప్పా ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని దుయ్య బట్టారు. రైతు బాధును ఇప్పటికే మూడు దఫాలు ఎగ్గొట్టాడని ధ్వజ మెత్తారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెడ తాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పం చులు సత్తూర్ నారాయణ గౌడ్, నర్సిం హాగౌడ్, సత్యనారాయణ, వెంకటయ్య, ఫసీయొద్దీన్, యాదయ్య, నాయకులు మురళీధర్ గౌడ్, లక్ష్మయ్య, రామూరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన ప్రభుత్వం

పేటలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నారాయణపేట, జనవరి 6 : రాష్ట్రం అప్పుల పాలైందని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెబుతూ రైతు భరోసా విషయంలో మోసం చేసిందని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జగదీశ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన మోసానికి వ్యతిరేకంగా, సంఘీభావంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి పిలుపు మేరకు పార్టీశ్రేణులు సోమవారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీ నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతకుంటలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

మాటమార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల),జనవరి 6: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పంటసాయం విషయంలో మాట మార్చి రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోటరాము, చందుగౌడ్ ప్రభుత్వంపై మండిప డ్డారు. మాజీ ఎమ్మెల్యే ఆల ఆదేశాల మేరకు, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ సీసీకుంట, కౌకుంట్ల మండలకేంద్రాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో రోడ్డుపై నిరసనలకు దిగారు. రైతుకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ పోరాడేం దుకు సిద్ధంగా ఉం టుందని తెలిపారు. రైతులకు వెంటనే పంట సాయం రైతుల అకౌంట్లలో జమచే యాలని డిమాండ్ చేశారు.

కౌకుంట్లలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

రైతులను మోసం చేయడానికే..

- డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి


జడ్చర్లలో రైతుభరోసా పత్రాలను దహనం చేస్తున్న నాయకులు

జడ్చర్ల, జనవరి 6: రైతులను మోసం చేయడానికి సీఎం రేవం తొడ్డి చూస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రైతు బంధు ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలంటూ రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతి రేకంగా, రైతాంగానికి సంఘీభావంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జడ్చర్లలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలసి ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసాకు చెందిన పత్రాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని మరచి రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులకుచ్చిన హామీ మేరు ఎకరాకు రూ.15వేలు ఇవ్వాల్సిందేనని, లేకుంటే ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని హెచ్చరించారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో బాదేపల్లి పీఏసీసీఎస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, లత, మహేశ్, నవ నీత కొండల్, రఘురాంగౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, బాలానగర్ మాజీ ఎంపీపీ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, రాజా పుల్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచులు ప్రణీల్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మురళి, వైస్ చైర్మన్ దానిశ్, నాయకులు కోనేటి నర్సింహులు, ఇమ్మూ, రామ్మో హన్, శంకర్‌నాయక్, వీరేశ్, ఇర్ఫాన్, వెంకటరమణ, పర్మటయ్య, రమేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

రైతు భరోసాపై నమ్మించి మోసం చేసిన రేవంత్

దేవరక్ర, జనవరి 6: ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద ఎకరాకు పెట్ట బడి సాయం రూ.15 వేలు ఇవ్వాల్సిం డేని బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు జెట్టి నర్సిం హారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలు పుమేరకు నియోజకవర్గ కేంద్రంలో పార్టీశ్రేణులు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద ప్రతి ఏడాది రూ.15వేలు ఇస్తామని వరంగల్ వేదికగా కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జునఖర్గే రైతులకు హామీ ఇచ్చి మోసం చేయడం ఎంతవరకు సమాంజసమన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసానికి కేంద్ర బిందువన్నారు. భూమి లేని నిరు పేదలకు ఏడాదికి రూ.12వేలు అందిసామని చేప్పి ఎలాంటి ఆచరణ లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌యాదవ్, చల్మారెడ్డి, యుగేంధర్‌రెడ్డి, సయ్యద్ గౌస్, రవీందర్‌రెడ్డి, నరేశ్, తిరుపతయ్య, ఆంజ నేయులు, రాములు గౌడ్, బుచ్చిరెడ్డి, బాలరాజు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవరకద్రలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ నైజం

మూసా పేట, జనవరి 6: ప్రజలను మోసం చేసి గద్దెనెక్కడం కాంగ్రెస్ పార్టీ నైజమని బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అడ్డాకుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హామీ పత్రాలను దహనం చేశారు. ఎన్నికల సమయంలో రేవం తొడ్డి రైతుభరోసాను రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచి ఇస్తానని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక కేవలం రూ.12.వేలు ఇస్తానని చెప్పడం రైతులను మోసం చేసిన ట్లేనని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహెమూద్, తిరుపతిరెడ్డి, చంద్ర మోహన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, ఖాదర్, డేవిడ్, హర్యానాయక్, రాములు, జాహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసాను విడుదల చేయాలి

దామరగిద్ద, జనవరి 6 : రైతులందరికీ రైతు భరోసా విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుడు అంబేద్కర్ కూడ లిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్య క్షుడు సుభాశ్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి ఎకరాకు రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కనీసం రైతు బంధు రూ.10వేలు కూడా ఇవ్వడం లేదన్నారు. రైతులకు రైతు భరోసా అందజేయాలని ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, భీమయ్యగౌడ్, నర్సప్ప, బాలప్ప, మొగులప్ప, నాగేశ్ పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వాలి

మరికల్, జనవరి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని అంతర్రాష్ట్ర ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తా రోకో నిర్వ హిం చారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు రవికుమార్, కృష్ణారెడ్డి, రామస్వామి, జగదీశ్, బాలకృష్ణ, హుసేన్, అశో కుమార్, మోహన్, కొండారెడ్డి, నారాయణ, రవి పాల్గొన్నారు.

రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలి

ధన్వాడ, జనవరి 6 : రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరుతూ సోమవారం ధన్వాడలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు వెంక టొడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సింధూజకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో రైతులకు రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ ఆ సంస్థ నాయకులు ధన్వాడలో ధర్నాను నిర్వ హించి తాసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, శివారెడ్డి, చంద్రశేఖర్, సత్యానారాయణ గౌడ్, బాలరాజ్, శ్రీనివాస్ గౌడ్, శాంతికుమార్, వీరేశ్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, నాసర్ హుమ్మద్, తాజొద్దీన్, రమేశ్, బాలయ్య కృష్ణయ్య, నర్సిం హులు, చంద్రయ్య, తిమ్మన్న, అంజిప్ప, పాండు, కథలప్ప పాల్గొన్నారు.

కోస్గిలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా

కోస్గి టౌన్, జనవరి 6 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షుడు రామకృష్ణ ఆరో పిం చారు. సోమవారం కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేప ట్టిన ధర్నాలో ఆయన మాట్లా డారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జనార్దన్, సాయిలు, వెంకటనర్సిం హులు, సాయప్ప, నిరంజన్‌రెడ్డి, నీలప్ప, చెన్నప్ప, సుభాష్, బాలారాజ్, రవి పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తే ఊరుకోం..

ఊట్కూర్, జనవరి 6: రైతాంగానికి ఎకరానికి రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఎన్నికల హామీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని దగా చేసిందని ఏఐయూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంక టొడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. ప్రభుత్వం రైతుభరోసా రూ.12వేలు ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, నిరుద్యో గులు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులపై అవలం భిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈనెల 9న నిర్వహించే డిమాండ్ డేను విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. అనంతరం వివిధ డిమాండ్లతో తాసీల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐయూకేఎస్ నాయకులు సలీం, చంద్రాములు, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ధర్నా

మద్దూర్(కొత్తపల్లి)జనవరి 6 : కొత్తపల్లి మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మండలాధ్యక్షుడు మధు సూఖన్‌రెడ్డి, రాజిరెడ్డి, శివారెడ్డి, మన్నెప్ప, వెంకటప్ప, రాజు, జగ్గప్ప, బొబ్బిలి వెంకట్‌రెడ్డి, రఫీ, నర్సింహ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డాకులలో హామీ పత్రాలను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మరికల్: ఇందిరాగాంధీ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కొత్తపల్లి చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేటి నుంచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

జడ్చర్ల, జనవరి 6 : జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లోని ఎస్ జోఎం పాఠశాలలో మంగళవారం నుంచి గురువారం వరకు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్‌ఫేర్)ను కలెక్టర్ విజయేందిర బోయి పర్యవే క్షణలో నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కోమ టొడ్డి వెంక టొడ్డి, దామోదర రాజ నర్సింహ, జూపల్లి కృష్ణారా వులతో పాటు ఎంపీ డీకే అరుణ, రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధొడ్డి తోపాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై ప్రారంభిం చనున్నట్లు చెప్పారు. మంగళవారం ఎస్వీకేఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాకు చెందిన 830ప్రా జెక్టుల ఎగ్జిబిట్లు ప్రదర్శిం చడం జరుగుతుందన్నారు. ఇందులో 300ప్రా జెక్టులు ఇన్‌స్పైర్ విభాగానికి చెందగా, 530 రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శిని విభాగానికి చెందినవి. ఇందులో మొత్తం 7రకాల అంశాలపై ఎగ్జిబిట్లు ఉంటాయన్నారు. అందులో ఆహారం, ఆరోగ్యం , పరిశుభ్రత, రవాణా అండ్ కమ్యునికేషన్, సహజ వ్యవసాయం, విపత్తు నిర్వహణ, గణిత నమూని, గణన ఆలోచన, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వ హణ అనే అంశాలపై 830 ఎగ్జిబిట్లు ప్రదర్శనలో ఉంచనున్నారని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, గైడ్‌లు మొత్తం 2200 మంది పాల్గొననున్నట్లు డీఈవో వెల్లడించారు.

అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లోని ఎస్వీకేఎం పాఠశాలలో మంగళవారం నుంచి నిర్వ హించే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సంబం ధించి అన్ని జాగ్రత్తలు తీసు కోవాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని ఎస్వీకేఎం పాఠశాలలో అన్నిశాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వ హిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య, ఆరోగ్యశాఖ, పుడ్‌సేఫ్టీ, విదుత్, ఆర్‌డ బ్లూఎస్, విద్యాశాఖ, పీఆర్, మున్సిపల్ అధికారులు, కమిటీలతో చర్చిం చారు. పనులను సమన్వయంతో పూర్తిచే యాలని సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున తర తివచ్చే అవకాశం ఉన్నం దున అన్ని జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాట్లను పరి శీలిం చారు.

PUBLIC NOTICE

My client Mohd. Abdul Jabbar, S/o. Mohd. Abdul Samad, Age: 54 years, Occ: Business, R/o. H.No. 22-8-584, Chatta Bazar, Lakkad Koote, Charminar, Hyderabad has enter into an agreement of sale purchase from Pathlavath Samya, S/o. Pathlavath Lasya, R/o.4-44/2, Kuntalopu thanda, Balanagar Mandal, Mahaboobnagar in respect of Agriculture Land Sy.No. 55/A2/1/2, adm. 0-03 gts. and in Sy.No. 55/A3/2, adm. 0-05 gts., both situated at Suraram Village, Balanagar Mandal, Mahaboobnagar District and paid substantial amounts to the Pathlavath Samya, S/o. Pathlavath Lachya.

If any body having any objection or claim whatsoever upon said property may contact the undersigned with relevant material paper within 5 days from the date of this notice, failing which my client will proceed for completion of sale transaction and thereafter no such claim or objection will be entertained.

S. MADHU KUMAR, Advocate
R/o. 16-11-476/93, Dilsukhnagar, Hyd., **Cell No. 9247352218.**
Date: 07-01-2025,
Place: Mahaboobnagar Dist.

రైతులను దగా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మక్తల్, జనవరి 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువునా మోసం చేస్తున్నాయని.. రైతులకు న్యాయం చేయాలని కోరుతూ అఖిల భరత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేప ట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షుడు భగవంతు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ, కాలయాపన చేస్తుందని, సాగు భూములకు రైతు భోసా ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్దార్ సతీశ్‌కుమార్‌కు వినతి పత్రం అంద జేశారు. కార్య క్రమంలో ఏఐయూకేఎస్ నాయ కులు ఆనంద్, రాజు, భుట్టో, గోపాల్, ప్రసాద్, ఆంజనేయులు, ఆశప్ప, నక్కతాయప్ప తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

నారాయణ పేట, జనవరి 6 : స్వామినా థ్ సిఫారసులకు అను గుణంగా మద్దత్తు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని ఏఐయూకేఎస్(అఖిల భారత ఐక్య రైతు సంఘం) మండల కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలు పులో భాగంగా సోమవారం ఏఐయూకేఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు కుదిం చడం సరికాదన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీ బలవంత భూసేకరణకు నిరసనగా తిరుగ బ్డ రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివే యాలన్నారు. డిమాండ్ల సాధనకు ఈనెల 9న డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో చేపట్టే ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకట్రా ములు, హనుమంతు, అశోక్, సాయి లు, టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్సిం హులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలతోనే మెరికల్లాంటి క్రీడాకారులు

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, జనవరి 6: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడాపో టీ తోనే మారుమూలన ఉన్న మెరికల్లాంటి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొల్లూరులో పూలే, అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నీకి మాజీ మంత్రి ముఖ్య అతి థిగా హాజరై పోటీలను ప్రారం భిం చి మాట్లా డారు. క్రీడాకారులు గెలు పోటములను సమానంగా భావించాలని సూచిం చారు. కొల్లూరులో పార్టీలక తీతంగా ఇంత మంచి టోర్నీ నిర్వహిం చడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సిం హులు, మాజీ ఎంపీపీ అనంతయ్య, నాయకులు, టోర్నీ నిర్వా హకులు చందర్‌నాయక్, భాజా వైఖోద్దీన్, రమేశ్, కృష్ణగౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కారు..

- భార్య మృతి, భర్తకు గాయాలు

జడ్చర్ల, జనవరి 6: మండలంలోని చిట్టబో యిపల్లి గురుకుల పాఠశాల వద్ద ఆదివారం రాత్రి లారీని కారు ఢీకొని భార్య మృతిచెందగా.. భర్తకు తీవ్ర గాయా లై ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రమో హన్ కథనం ప్రకారం.. కర్నూల్‌కు చెందిన పురు షోత్తంరావు భార్య విజయలక్ష్మి(56)తో కలిసి ఆదివారం రాత్రి జడ్చర్ల నుంచి కొత్తకోటకు వెళ్తుండగా జడ్చర్ల మండలం చిట్టబో యిపల్లి గురుకుల పాఠశాల సమీపంలో స్పీడ్‌బ్రేకర్ వద్ద ముందు వెళ్తున్న లారీని డ్రైవర్ ఒక్కసారిగా సిగ్నల్ ఇవ్వకుండా బ్రేక్ వేయడంతో వెనుకాలే వస్తున్న కారు ఢీకొన్నది. ఈ ఘటనలో కారులో ఉన్న విజయలక్ష్మి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందగా.. పురు షోత్తంరావు తీవ్ర గాయాలయ్యాయి. పురు షోత్తంరావును మహబూ బ్‌నగర్‌లోని ప్రైవేట్ దవా ఖాన, విజయలక్ష్మి మృత దేహాన్ని బాదేపల్లి ఏరియా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. బాధిత కుమారుడు రాము ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసినట్లు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఓల్వో, ర్యాపిడో వాహనాలను నిలిపివేయాలి

రైల్వే స్టేషన్ నుంచి ర్యాలీగా వస్తున్న జేఏసీ నాయకులు

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 6 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఓల్వో, ర్యాపిడో వాహనాలను నిలిపివేయాలని ఆటో జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు చెప్పారు. బీఆర్టీయూ జేఏసీ నాయకుడు నగేశ్